ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

శనివారం 10-1-2026 పేజీలు : 15




## చీఫ్ మినిస్టర్ కప్ పోటీలలో బాగంగా టార్చ్ ర్యాలీ..

# పరుగో.. పరుగు..



వరంగల్ :

అద్దె భవనాల్లో ఉన్న కార్యాలయాలు ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి వెళ్లాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి మాసం నుంచి అద్దె చెల్లింపులు నిలిపివేస్తున్నట్లు కూడా ప్రకటించింది. దీంతో ఆయా శాఖల అధికారులు ప్రభుత్వానికి సంబంధించిన భవనాల కోసం పరుగులు తీస్తున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు ఉండడమే కాకుండా గత ప్రభుత్వాల హయాంలోనే శంకుస్థాపన చేసిన పనులు మొదలు పెట్టనివి ఉన్నాయి. మరికొన్ని నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయిన భవనాలు ఉన్నాయి. ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ కార్యాలయాలు సొంత భవనాలకు నోచుకోక ఏళ్ల తరబడి అద్దె చెల్లిస్తూ ప్రైవేట్ భవనాల్లోనే కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను కమ్యూనిటీ హాళ్లలోకి మార్చే విధంగా దృష్టి సారించారు. మహిళా సంఘాల కోసం నిర్మించిన భవనాలు కొన్నిచోట్ల నిరుపయోగంగానే ఉన్నాయి. వాటిని గుర్తించి అందులోకి మార్చే విధంగా అధికారులు పరిశీలిస్తున్నారు. కమ్యూనిటీ భవనాలు చిన్నగా ఉండడంతో కార్యాలయాల నిర్వహణ ఇబ్బందికరంగానే ఉంటుందని భావిస్తున్నారు. కొత్త మండల కేంద్రాల్లో కమ్యూనిటీ హాళ్లు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో అధికారులు అయోమయంలో ఉన్నారు.

# నర్సంపేటను అభివృద్ధి చేసింది.. చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

ఎమ్మెల్యే మాధవరెడ్డి

-బూటకపు మాటలతో రాష్ట్రాన్ని,నర్సంపేట నియోజకవర్గాన్ని అభాసు పాలు చేసిన బిఆర్ఎస్

-మున్సిపాలిటీ ఎన్నికల్లో 30 స్థానాల్లో కాంగ్రెస్ దే విజయం

నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి ):

నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

మిగతా 6లో...



# వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

ప్రపంచ చరిత్రలో ప్రత్యేక మైలు రాయిగా మేడారం ఆలయం నిలుస్తుంది

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ

ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారు

మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




ఏటూర్ నాగారం జనవరి 09 ప్రజాజ్యోతి

వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని,గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని..

మిగతా 9లో...

# టి.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ

**- ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణలో టి.ఎస్.జె.యు ప్రత్యేకం**

**- ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతను పాటించాలి**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**




**వరంగల్ సిటీ, జనవరి 09(ప్రజాజ్యోతి):** సమాజాన్ని చైతన్య పరచడంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టి.ఎస్.జె.యు) పాత్ర అభినందనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కందికొండ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా రవాణా అధికారి శోభన్, ట్రాఫిక్ సిఐ సుజాత, జాతీయ యువజన అవార్డు గ్రహీత, సామాజికవేత్త మండల పరశు రాములు, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్ సి సి కెప్టెన్ సతీష్, ఇంతేజార్గంజ్ సీఐ షుకూర్, మట్టేవాడ సిఐ కరుణాకర్ రావు, ఎస్సైలు సందీప్, వెంకటేశ్వర్లు, రవికిరణ్, కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించడంలో టి.ఎస్.జె.యు తన ప్రత్యేకతను చాటుతూ ఇతర యూనియన్లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను బాధ్యతగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు. బైక్ నడిపే వాళ్ళు మాత్రమే కాకుండా వెనకాల కూర్చున్న వాళ్లు కూడా హెల్మెట్ ధరించడం ఉత్తమమని సూచించారు. గజిబిజి జీవితంలో ఎన్నో రకాల సమస్యలు, మానసిక ఒత్తిడులు, ఆలోచనలు ఉండటం సహజమని, అయినప్పటికీ వాటిని అధికమించుతో తమ ప్రయాణాలలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. మీ నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ వలన మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని గ్రహించాలని, అంతేకాకుండా మీ కుటుంబాలు రోడ్డున పడతాయని విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. మీ భద్రత కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా రవాణా అధికారి శోభన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని, రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు. ట్రాఫిక్ సిఐ సుజాత, ఇంతేజార్ గంజ్ సిఐ షూకూర్ లు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, మీ భద్రతను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు. ర్యాలీలో కార్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.జె.యు రాష్ట్ర నాయకులు తోకల అనిల్, నాగపురి నాగరాజు, నరేష్, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, లింగ బత్తిని కృష్ణ, నీరుటి శ్రీహరి, నాగపూరి అవినాష్, అడుప అశోక్, కౌడగాని మోహన్, మంతెన సురేష్, రావుల నరేష్, 28వ డివిజన్ అధ్యక్షుడు సంపత్ కుమార్, ఏవివి ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాస్, మోటివేటర్ బరుపాటి గోపి, ఎన్ సి సి స్టూడెంట్స్, ధ్రువ, పద్మావతి కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలి

**-సర్పంచ్ మహేందర్ రెడ్డి-మహబూబ్ నగర్ గ్రామంలో మొక్కజొన్నలో రైతు క్షత్ర పాఠశాల**

**ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హెున్నప్ప**




**రాయపర్తి జనవరి 9 ప్రజా జ్యోతిః** రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలని మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హెున్నప్ప పర్యవేక్షణ లో మొక్కజొన్న లో రైతు క్షత్ర పాఠశాల నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా హెు న్నప్ప రైతులకు సమగ్ర సస్య రక్షణ అవసరం గురించి వివరించి, విత్తన శుద్ధి ఎలా చేయాలో డెమో చూపించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ మిత్ర పురుగులు మరియు శత్రు పురుగుల గురించి, జీవ నియంత్రణ పద్ధతుల గురించి వివరించారు. అనంతరం రాయపర్తి మండల వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సమగ్ర సస్య రక్షణ పద్దతులు పాటించాలని, రసాయన పురుగు మందులను తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీ మహేందర్ రెడ్డి ఉప సర్పంచ్ రవి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పాఖాల తూముల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**రబీ సీజన్ పంట కోసం నీటి విడుదల**



**నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలంలోని పాఖాల తూముల గేట్లను ఎత్తి నీటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలలోని చెత్త,చెదారాన్ని నిధులు కేటాయించి తొలగించడం జరిగిందని,130 కోట్లతో కాలువల లైనింగ్ మే నెల నుంచి ప్రారంభించి వర్షాలు పడేలోపు 60 శాతం పనులు పూర్తి చేస్తామని మిగతా చివరి ఆయకట్టు వరకు పనులను వచ్చే సంవత్సరం రవి లోపు పూర్తి చేస్తామనిఅన్నారు. రైతన్నల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పరు పాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జనవరి 9 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శుక్ర వారం నిరుపేద కుటుంబనికి చెందిన గాడిపెల్లి పెంటయ్య రోడ్ ప్రమాదంలో మరణించగా, వారికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన లేతకుల మదుకర్రెడ్డి పరుపటి రవీందర్ రెడ్డి సంధి దేవేందర్ గాడిపెల్లి రాములు గబ్బుట కొమురయ్య సంకినేని ఎల్లస్వామి సునీల్ రాజు లింగాల శ్రీను కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కరస్పాండెంట్ రవిచంద్ర**



**రాయపర్తి జనవరి 9 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ రాయపర్తి నందు పాఠశాల కరస్పాండెంట్ తంగేళ్ల రవిచంద్ర అధ్యక్షతన మరియుతంగేళ్ల ఉమా దేవి ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి పర్వదిన సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు సకినాలు, గారెలు, పూస ,అరిసెలు, లడ్డూలు, పాయసం, తదితర రుచికరమైన తినుబండారాలు చేసి అలరించారు. పిమ్మట రంగవల్లులు (ముగ్గుల పోటీలు) హరిదాసు కీర్తనలు, గంగిరెద్దులు,పతంగులు, మొదలైన విన్యాసాలతో చిన్నారుల సందడి ప్రతి ఒక్కరిని ఆకర్షింప చేశాయి ఈ సందర్భంగాతంగేళ్ళ రవిచంద్ర మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ప్రాధాన్యత అవగాహన పరిచి, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలియజేశారు. ఆ తదుపరి ఉత్తమమైన వాటికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తంగేళ్ల రవిచంద్ర . ప్రధానోపాధ్యాయురాలు తంగేళ్ల ఉమా రాణి మరియు ఉపాధ్యాయులు సబిత, అన్నపూర్ణ, అనురాధ, స్వర్ణలత,భాగ్యలక్ష్మ, జ్యోతి , స్వాతి , స్రవంతి ,రవళి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహణ




**జరగామ జిల్లా ప్రతినిధి, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న సి.ఎం కప్ 2025 లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎక్కువ మంది క్రీడా కారులు పాల్గొనుట కోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం నెహ్రు పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ , డి.సి.పి రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి పండరీ చేతన్, క్రీడాజ్యోతిని ప్రారంభించి జనగామ లోని నెహ్రూ పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీలో జిల్లాలోని క్రీడాకారులు, యువత, క్రీడా సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాద్యాయులు, అధికారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీనీ విజయవంతం చేయటం జరిగింది.

# ఎన్నికలపై ఉన్న దృష్టి పట్టణ ప్రజల సమస్యలపై లేకపాయె

**మునిసిపల్ ఎన్నికల్లో ప్రలోభ పెట్టే అభ్యర్థులను ఓడించాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని పాలక పార్టీలు మున్సిపల్ ఎన్నికల ఓట్లు సీట్లు అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి గెలవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమో పట్టణ ప్రజలు ఆలోచించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) నర్సంపేట మున్సిపాలిటీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బందారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన వార్డుల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతులు ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతున్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని చెప్పుతున్న ఆచరణలో అవి ఎవరి జేబులు నిండుతున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు రియల్



ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతున్న వత్తాసు పలుకుతున్నారే తప్ప అడ్డుకునే పరిస్థితి లేదన్నారు. పైగా మాదన్నపేట నాగుర్లపల్లె ముత్తోజిపేట మహేశ్వరం రాజ పల్లె మరికొన్ని గ్రామాలను విలీనం చేసి ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్థకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో ఎం సి పి ఐ (యు) కృషి చేస్తున్నదని కలిసి వచ్చే వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పని చేసేందుకు ప్రయత్నిస్తుందని లేకపోతే ఒంటరిగానైనా పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య పట్టణ నాయకులు వీర్ల రాజు గద్దం స్వరూప పుట్టపాక సునీత చామంతుల రతన్ పిట్టల యాకయ్య గద్దం పవన్ బెజ్జంకి రాజేష్ విజయ రవి రమేష్ సదానందం పద్మ కుమారస్వామి తదితరులతోపాటు విలీన గ్రామాల,పట్టణ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ బండి భారతి-రమేష్

**నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి):** నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి పెద్దలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నర్సంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ బండి భారతి-రమేష్ వారి కుమారుడు బండి సందీప్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ములుకల సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మాజీ



పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాలాయి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

**వర్ధన్నపేట జనవరి 9, ప్రజా జ్యోతి :** గతంలో ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాని పరిస్థితుల్లో, నూతన ప్రజాసేవ మాదిరిగా ఎమ్మెల్యే నాగరాజు నేరుగా ప్రజల సమస్యలను ఫోన్‌ద్వారా స్వీకరించి పరిష్కరించడానికి ముందుకు రావడం ప్రజల్లో విశేష స్పందనను సంతరించుకుంటోందని ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూళ్ల రవి అన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకే చేరేలా చర్యలు తీసుకుంటూ, ఎలాంటి లంచాలు లేదా కమీషన్లు తీసుకోకుండా ప్రజాసేవ చేయడం ద్వారా ఎమ్మెల్యే నాగరాజు సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు కమిషన్లు, కాంట్రాక్టులపైనే దృష్టి పెట్టే పరిస్థితుల్లో, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే



నిరూపిస్తున్నారని వారు తెలిపారు. గల్లీలకు నేరుగా వెళ్లడం, ఇళ్ల వద్దకు చేరుకొని ప్రజల సమస్యలు తెలుసుకోవడం, ఇల్లు లేని కుటుంబాలకు వారి ఇంటి వద్దే గృహ మంజూర్లు జరగడం వంటి అంశాలు ఆయన పని తీరు పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పనితీరును చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తూళ్ళ రవి తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**ఈ నెల 11 న ఉమ్మడి జిల్లా సదస్సు**



**నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి):** నర్సంపేట బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు కార్మిక వర్గానికి గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. బి ఆర్ టీ యు జిల్లా కార్యవర్గ సమావేశం హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మ నారాయణ అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ లో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోనె యువరాజు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులుగా తీసుకోవచ్చి పార్లమెంట్లో బిల్లు పెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని దేశవ్యాప్తంగా ఉన్న భారత కార్మిక వర్గం సంఘటితమై ఆందోళన పోరాటాలు చేస్తున్నాయని అందులో భాగమే తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉమ్మడి జిల్లాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా సదస్సులు నిర్వహించి కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తున్నామని ఈనెల 11న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాలకు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లలిత, సంధ్య మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దం సమ్మయ్య ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల రాజు హమాలి యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ నాయకులు అన్నం రాజు గాండ్ల రాముల యారా చంద్రమౌళి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలను ప్రారంభించిన

**మాజీ మంత్రి ఎర్రబెల్లి.**

**వర్ధన్నపేట జనవరి 9, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో నిర్వహిస్తున్న కరాటే పోటీలు శుక్రవారం మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఆటలు, ధ్యానం వంటివి పిల్లలకు నేర్పించడం ద్వారా వారి మేధాశక్తి మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాల నుండి వచ్చిన తరువాత పిల్లలకు తల్లిదండ్రులు సమయం కేటాయించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. పిల్లలు పాఠశాలలో నేర్చుకున్న విషయాలను పునర్విమర్శ చేయడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని చెప్పారు. అదే విధంగా పిల్లలు మొబైల్ ఫోన్లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల ను హరించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి



**పాలకుర్తి జనవరి 08/ ప్రజా జ్యోతి /**
కార్మిక హక్కుల ను హరించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి డిమాండ్ చేశారు. శు క్రవారం మండలంలోని బొమ్మర, పెద్ద తండా గ్రామాలలో సిఐటియు కార్మికుల గ్రామ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి పెంతల బిక్షం అధ్యక్షతన కాసు మాధవి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ పేర్లతో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం కార్మికులు నష్టపరచడం దుర్మార్గమైన చర్య అన్నారు. దేశ ఉత్పత్త లో సంపదలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మిక వర్గం గత ఐదేళ్లుగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అనేక రూపాల్లో పోరాటాలు,సమ్మెలు నిర్వహించిందన్నారు.ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కొమ్ము గాస్తూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చుతుంద న్నారు. పని గంటలు పెరగడంతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారిపోతాయి అన్నారు. కార్మికుల శ్రమను కారుచౌకగా దోచుకుంటూ రాయితీలు మాత్రం కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం కేంద్ర ప్రభుత్వ దివాలు కోరుతనానికి నిదర్శనం అన్నారు. ఈ పరిస్థితుల్లో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీసవేతనాలు చెల్లించాలని, పనిభద్రత కల్పించాలని డిమాడ్ చేస్తూ కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారుఅబశ్రీశ్రీ. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో, పథక నిర్వహణలో తన బాధ్యత నుండి తప్పుకోజూస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు సోమసత్యం, నాయకు లు తార, నాగమణి, వీరలక్ష్మ, రేణుక, శివవాణి, అరుణ, అశోక్, యకన్న, సోమన్న , రాజు, ముసుకు కోమల, స్వర్ణ లత, సులోచన, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జనవరి 18న జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయండి




**రఘునాథపల్లి,జనవరి 9(ప్రజాజ్యోతి):**
సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జనవరి 18 జరిగే భారీ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పిలుపు నిచ్చారు.శు క్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సిపిఐ పార్టీ ఆవిర్భవించిన ఈ శతాబ్ద కాలంలో భారత స్వాతంత్రోద్య మంలో ఎన్నో పోరాటాలు, మరెన్నో త్యాగాలు,ఎంతోమంది అమరుల రక్తంతో ఎన్నో విజ యాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించు కుందని వారన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడడానికి,నాలుగు న్నర వేల మంది ప్రాణ త్యాగా లతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విజయం సాధించి మూడు వేల గ్రామాలను విముక్తి గావించి, 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని వారన్నారు.విద్యార్థులు,మహి ళలు,కార్మికులు,కర్షకుల హక్కుల సాధన కొరకు సిపిఐ పార్టీ ఎన్నో ఉద్యమాలు,మరెన్నో పోరాటాలు చేసి వారి హక్కులను కాపాడిన చరిత్ర కూడా సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు.ఖమ్మంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లక్షలాది మందితో జరిగే భారీ బహిరంగ సభలో 40 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారని వారు తెలిపారు.కాబట్టి కార్మికు లు,కర్షకులు,విద్యార్థులు,యువ కులు,మహిళలు,ప్రజలు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చొప్పరి సోమయ్య, నాయకులు నవీన్,రవి నాయక్, వీరు నాయక్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలలోవార్షికోత్సవ వేడుకలు





**పర్వతగిరి, జనవరి 09 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పీఎం శ్రీ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల, కళాశాలలో నేడు ప్రిన్సిపల్ పి అపర్ణ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్వతగిరి సర్పంచ్ సిహెచ్ శంకర్ , ఉప సర్పంచ్ అనితా, పర్వతగిరి మండల ఎంఈఓ ఏ. బిక్షపతి, పర్వతగిరి ఎస్సై జి.ప్రవీణ్ మరియు పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ అపర్ణ విద్యార్థులు ఈ వార్షిక సంవత్సరంలో సాధించిన ప్రగతిని (అన్యువల్ రిపోర్ట్) తెలియజేశారు. విద్యార్థులు యోగ, కరాటే విన్యాసాలు ప్రదర్శించారు. వివిధ సాంస్కృతిక నృత్యాలు, నాటకాలు ప్రదర్శించారు. విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.విద్యార్థులు తయారు చేసినటువంటి వివిధ సాంకేతిక ప్రదర్శనలను,గణిత శాస్త్ర ప్రదర్శితలను వీక్షంచడం జరిగింది. పీఎం శ్రీ బ్యాండ్ ప్రదర్శన, ప్రిన్సిపల్ మేడం ద్వారా వార్షిక నివేదిక సమర్పణ, ముఖ్య అతిథి ప్రసంగం కలిసి ఈ కార్యక్రమానికి ప్రత్యేక వైభవాన్ని తీసుకువచ్చి, పాఠశాల సాధించిన విద్యా, సాంస్కృతిక మరియు సమగ్ర అభివృద్ధిని స్పష్టంగా ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# క్రికెట్ మ్యాచ్ లకు డ్రా తీసీన రాయపర్తి సర్పంచ్

### గారే సలేంద్ర బిక్షపతి

**రాయపర్తి జనవరి 9 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నేడు జరగబోయే క్రికెట్ టోర్నమెంట్ టీమ్స్ ఆడవలసిన మ్యాచ్ ల కోసం టీం కెప్టెన్స్ ముందు శుక్ర వారం డ్రా తీసీన గ్రామ సర్పంచ్ గారె సహెంద్ర భిక్షపతి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడల వలన శారిరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉంటారని క్రీడా స్ఫూర్తి తో ఆడాలని క్రీడాకారులు అందరూ పాల్గొని టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలోటీం మేనేజ్మెంట్ సందీప్, రాము, శివ, క్రీడాకారులు కల్యాణ్,ఉబ్బని ముధు, ఐత జంపి, బండారి అశోక్, మహ్మద్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రెండవ కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన సర్పంచ్ కొండగొర్ల బాపు

**మహాముత్తారం,జనవరి 9. ప్రజాజ్యోతి:**
సిఎం రెండవ కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని ముత్తారం గ్రామ సర్పంచ్ కొండగొర్ల బాపు టార్చ్ వెలిగించి ప్రారంభించారు.అనంతరం గ్రామ పంచాయతీ ఆఫీస్ నుండి స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంఈవో రవీందర్ రెడ్డి డివైఎస్వో రఘు హై స్కూల్ హెచ్ ఎమ్ సురేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మండల కేంద్రంలోని ఉపాధ్యాయులు, పిటిలు విద్యార్థులు పాల్గొన్నారు.



# వైన్ షాప్ యజమానిపై బ్లాక్ మెయిల్, ఉచిత మద్యం డిమాండ్ నలుగురు అరెస్ట్

**తరిగొప్పుల జనవరి 9 ప్రజాజ్యోతి:**
తేదీ 06-01-2026 రోజున మధ్యాహ్నా సమయంలో తరిగొప్పుల మండల కేంద్రంలోని సత్య వైన్ షాప్ నందు నిందితులు కర్ణకంటి రాజేంద్ర ప్రసాద్ ,బానావత్ అనిల్ నాయక్ విజేత , బైరి శ్రీకాంత్ చిలువేరు మహేందర్ ,కలిసి సిగ్నేచర్ ఫుల్ బాటిల్ మద్యం కొనుగోలు చేసి, ఆ బాటిల్‌లో సగం మద్యం తాగి మిగిలిన భాగంలో నీళ్లు కలిపి, సుమారు 40 నిమిషాల తర్వాత మళ్లీ అదే వైన్ షాప్‌కు వెళ్లారు. అక్కడ కర్ణకంటి రాజేంద్ర ప్రసాద్ కౌంటర్ బాయ్ మహేష్‌ను బెదిరిస్తూ "ఈ బాటిల్ కల్తీ వచ్చింది, దీనికి బదులు కొత్త బాటిల్ ఇవ్వాలి, లేకపోతే అనిల్ నాయక్ శ్రీకాంత్ మా షాప్ కల్తీ మద్యం అమ్ముతోందని పేపర్లో వేస్తారు" అని భయపెట్టి రూ.1560/- విలువైన బ్లెండర్స్ ప్రైడ్ రిజర్వ్ ఫుల్ బాటిల్ తీసుకుని వెళ్లిపోయాడు. రిటర్న్ ఇచ్చిన సిగ్నేచర్ బాటిల్‌ను పరిశీలించిన కౌంటర్ బాయ్ మహేష్, దాని మూత సీల్ తీసి ఉండటాన్ని గమనించి తిరిగి తీసుకోలేమని చెప్పగా, ప్రసాద్ "అనిల్ నాయక్, శ్రీకాంత్, మహేందర్ కలిసి సగం మందు తాగి మిగిలిన సగంలో నీళ్లు కలిపి రిటర్న్ చేసి కొత్త బాటిల్ తీసుకురమ్మని పంపారు" అని అంగీకరించాడు. ప్రశ్నించగా మహేష్‌ను దౌర్జన్యంగా బెదిరించి షాప్ నుంచి వెళ్లిపోయాడు. గత వారం రోజుల క్రితం కూడా అనిల్ నాయక్ మద్యం సేవించి షాప్‌కు వచ్చి హన్రెడ్ పేపర్స్ మద్యం బాటిల్ తీసుకొని, మాకు డిస్కౌంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ షాప్ యజమానులను బూతు మాటలతో దూషించి బెదిరించినట్లు



ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే షాప్ ఓపెనింగ్‌కు ముందు యజమాని సతీష్‌ను రోడ్డుపై ఆపి వైన్ షాప్ మూయిస్తానని బెదిరించినట్లు తెలిపారు. ఉచిత మద్యం ఇవ్వకపోవడంతో సత్య వైన్ షాప్‌పై నెగటివ్ వార్తలు పేపర్లో ప్రచురిస్తాం కూడా ఆరోపించారు. అనంతరం మరోసారి షాప్ యజమాని సంతోష్‌కు ఫోన్ చేసి "పేపర్లో న్యూస్ రాయకూడదంటే ప్రెస్ వాళ్లందరికీ ఫ్రీగా మద్యం ఇవ్వాలి" అంటూ 100 పేపర్స్ లిక్కర్ బాటిల్స్ తీసుకున్నట్లు ఫిర్యాదులో ఉంది. ఈ ఘటనపై వైన్ షాప్ యజమాని సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తరిగొప్పుల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, నిందితులపై గతంలో కూడా పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. నిందితులను అరెస్ట్ చేసి జనగామ కోర్టు ముందు హాజరుపరచగా, న్యాయమూర్తి ఆదేశాల మేరకు వారిని సబ్ జైల్ జనగామకు తరలించారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంక్ సాధించాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- శానిటేషన్ అధికారులతో స్వచ్ఛ సర్వేక్షన్ గైడ్ లైన్స్ పై సమీక్ష**

**- ఐనవోలు జాతరలో శానిటేషన్ విధుల నిర్వహణకు సిబ్బందిని పంపించాలన్న మేయర్**

**వరంగల్ సిటీ, జనవరి 09(ప్రజాజ్యోతి):**
స్వచ్ఛ సర్వేక్షన్లో ఉత్తమ ర్యాంక్ సాధనే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో శానిటేషన్ అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కు సానిటరీ అధికారులు సన్నద్ధంగా ఉండాలని, నగరానికి ఉత్తమ ర్యాంకు రావడానికి శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని చెత్త సేకరణతో పాటు తడి పొడి చెత్తను వేరుగా సేకరించేలా చూడాలన్నారు. కంపోస్ట్ యూనిట్ లలో చెత్తను ఎరువుగా మార్చేలా చూడడంతో పాటు డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ (డి ఆర్ సి సి) లలో పొడి చెత్తను రీసైక్లింగ్ జరిపేలా చూడాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ లో సూచించిన ప్యారా మీటర్స్ పై సూక్ష్మ స్థాయిలో అవగాహన ఏర్పరచుకొని వాటిని అమలు చేయుటకు సన్నద్ధంగా



ఉండాలని మేయర్ అన్నారు. ప్రతి సం.లాగే ఈసారి కూడా కార్పొరేషన్ తరపున ఐనవోలు మల్లన్న జాతరలో పారిశుధ్య సేవలు అందించడానికి 100 మంది సిబ్బందితో పాటు అందుకు సరిపోయే విధంగా ట్రాక్టర్లు, స్వచ్ఛ ఆటోలు, ఫాగింగ్, స్వీపింగ్ మిషన్ లను పంపించి నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్ తో పాటు ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పర్వతగిరి, జనవరి 09 (ప్రజాజ్యోతి):**
ఎంపీపీ ఎస్ పర్వతగిరి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులందరూ రంగులతో రకరకాల రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే లలితా దేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకత, పోటీ తత్వం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే నవీన్ కుమార్ విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎపిసి చైర్పర్సన్ జ్యోతి, ఉపాధ్యాయులు సుభాషిని, రామస్వామి, కిషన్, ఆఫీస్ సబార్డినేట్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ ఎంఎస్ కమిటీ సమావేశం



**కొడకండ్ల, జనగామ, జనవరి 09 (ప్రజాజ్యోతి) :**
ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మొండ్రాయి గ్రామంలోని 01 వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఏఎల్ఎంఎస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గునిగంటి వెంకన్న మాట్లాడుతూ అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఝాన్సీ రాణి, అంగన్వాడి టీచర్ ఎం.డీ. తహేరబి, ఆశ వర్కర్ భాయమ్మ, విఓ. శ్రీలత, యదగిరి, ఆయా కొండమ్మ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబానికి అండగా నిలిచిన బూరుగుమల్ల గ్రామస్తులు

**పర్వతగిరి, జనవరి 09 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలం బూరుగుమల్ల గ్రామానికి చెందిన రాపాక దేవమ్మ దంపతులకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో దేవమ్మ అక్కడికక్కడే మృతిచెందారు. రాపాక రాములు హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు తల్లిని కోల్పోయిన కొడుకు హాస్పటల్లో తన తండ్రిని కాపాడుకోవాలని నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్న కుటుంబ కష్టాలు చూసి బుర్గుమల్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు 1 క్వింటా బియ్యం ,10 కేజీల ఆయిల్, వంటకు సంబంధించిన ముడి సరుకులతోపాటు ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి భరోసానిచ్చి మేమున్నామని ధైర్యం కల్పించారు.. ఈ కార్యక్రమంలో బూర్గుమల్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిక్షటన చేస్తూ వ్యక్తీ మృతి

**పర్వతగిరి, జనవరి 09 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో దంతాలపల్లి జంగాల కాలనీకి చెందిన రెబెల్లి యాలాద్రి లక్మణ రాజు(40)ఊరుతూ తీరుగుతు బిక్షటన చేస్తూ మండల కేంద్రానికి వచ్చి మూడు రోజులవుతుందని మూడు రోజుల నుండి చలికి తట్టుకోలేక ఫిట్స్ తో అకస్మాత్తుగా మృతి చెందారు. మొదట గుర్తు తెలియని మృతదేహంగా బావించిన స్థానిక సర్పంచ్ చిదురు శంకర్, ఎస్సై ప్రవీణ్ లు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయించడంతో మృతుని కుమారుడి వంశీ కీ వాట్సప్ గ్రూపుల ద్వారా సందేశం చేరి వివరాలు తెలిపి పర్వతగిరికి చేరుకున్నారు. మృతదేహాన్ని మృతుడి కుటుంబానికి అప్పగించారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకుని వచ్చామని అన్నారు సోషల్ మీడియాలో పోస్ట్ చేయించిన స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ స్థానిక ఎస్సై ప్రవీణ్ లకు అభినందనలు తెలిపారు.



# నర్సంపేటను అభివృద్ధి చేసింది..చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

## ఎమ్మెల్యే మాధవరెడ్డి

**-బూటకపు మాటలతో రాష్ట్రాన్ని,నర్సంపేట నియోజకవర్గాన్ని అభాసు పాలు చేసిన బిఆర్ఎస్**

**-మున్సిపాలిటీ ఎన్నికల్లో 30 స్థానాల్లో కాంగ్రెస్ దే విజయం**





**నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి ):**
నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు పట్టణంలోని అభివృద్ధి పనులను చేస్తున్నామని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో ఇద్దరు చైర్మన్లు ఉన్నప్పటికీ అధికారం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ తట్టెడి మట్టి కూడా పోయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని దాదాపు 80 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం జరుగుతున్నాయని నర్సంపేట పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి మాదన్నపేట వరకు 60 ఫీట్ల సిసి రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణానికి 9 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు ప్రారంభించామని అంతర్గత పట్టణంలో 40 కోట్లతో డ్రైనేజీ పనులు సిసి రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయని మహేశ్వరం నుండి పర్శ నాయక్ తండ వరకు సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీ నిర్మాణం సెంటర్ లైటింగ్స్ లకు 10 కోట్ల రూపాయలు,ముగ్ధంపురం రాజ పల్లె వరకు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణానికి 8 కోట్ల రూపాయలు, తో అభివృద్ధి పనులు చేస్తున్నామని జీవోలు టెండర్లు సైతం పూర్తయి పనులు కొనసాగుతున్నాయని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పుడు జీవోలు తెచ్చి ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టారు తప్ప ఏ ఒక్క పని చేయలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి హడావుడిగా ప్రారంభించారే తప్ప అందులో ఎలాంటి మిషనరీ కానీ పనులకు సంబంధించిన బిల్లులు గాని చెల్లించలేదని మా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బిల్లులు చెల్లించి మరో 150 కోట్ల రూపాయలతో కాలేజీకి నర్సింగ్ కాలేజీకి ముఖ్యమంత్రి చే శిలాఫలకం వేయించామని, 9 కోట్ల రూపాయలతో ఆసుపత్రిలో మిషనరీని తెప్పించుటకు ముఖ్యమంత్రి ఆమోదం తెచ్చామని అన్నారు. నర్సంపేట పట్టణ ప్రజల దాహాన్ని తీర్చడానికి అశోక్ నగర్ వద్ద ఉన్న డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టును పునర్ధరించి నర్సంపేట పట్టణ ప్రజలకు360 రోజులు నిరంతరాయంగా త్రాగు నీరు ఇవ్వడానికి 9 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని రాబోయే వేసవిలో ప్రజలకు నిరంతరాయంగా మంచినీరు అందిస్తామని అన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తాం చేసేదే చెప్తామని దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి పట్టు ఉందని 30 స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని,ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తు,ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు, నిరంతరం రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చైర్మన్లు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి నలుగురికి తీవ్ర గాయాలు







**వాజేడు, జనవరి 09, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన కాకర్లపూడి వీరభద్ర రాజు(వినోద్ బాబు)(52) ప్రభాస్ సినిమా రాజు సాహెబ్ రిలీజ్ కావడంతో తన ఇద్దరు కూతుర్లు, తమ్ముడు, మరో ఫ్రెండ్ ను తీసుకొని అందరూ కలిసి కారులో వాజేడు నుండి ఏటూరునాగారం కు బయలుదేరారు. ఈ క్రమంలో రొయ్యూరు పెట్రోల్ బంక్ సమీపం వెళ్లే లోపు ఎదురుగా వస్తున్న కంటైనర్ వాహనం కారును ఢీకొట్టగా కొద్ది దూరం దూసుకెల్లడంతో డ్రైవింగ్ సీట్ లో ఉన్న కాకర్లపూడి వినోద్ బాబు అక్కడికక్కడే మృతి చెందారు. పక్కనే కూర్చున్న తమ్ముడు మనోజ్ తీవ్ర గాయాల పాలై ఒక కాలు, చెయ్యి విరిగిపోగా తలపై తీవ్రంగా గాయాలయ్యాయి. ఇద్దరు కూతుర్లలో పెద్ద కూతురు మాధురికి కాలు విరుగగా చిన్న కూతురు మేఘనకు మూతిపై దెబ్బలు తగిలి మూడు పన్నులు విరిగిపోయి తీవ్రంగా



గాయపడ్డారు. వాసు బాబు అనే వ్యక్తి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన నలుగురు వ్యక్తులను 108 సహాయంతో వరంగల్ కు తరలించారు. సినీ హీరో ప్రభాస్ సినిమా మొదటి రోజే చూడాలని కూతుర్లు ఒత్తిడి తేవడంతో కూతుర్ల కోరిక మేరకు తండ్రి కాకర్లపూడి వీరభద్ర రాజు(వినోద్ బాబు) ప్రభాస్ సినిమా చూసేందుకు వెళ్లగా ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉజ్వల తో బాలికల భవితకు భరోసా

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామజిల్లాప్రతినిధి,జనవరి09(ప్రజాజ్యోతి):**ప్రభుత్వ కార్యాలయాల్లో



మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి పోష్ చట్టం ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013 ( నివారణ, నిషేధం, పరిష్కారం ) మీద మహిళా ఉద్యో?గులకు జిల్లా మహిళా, శిశు సంక్షమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్ఫెరెన్స్ హల్ లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా హాజరైన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారాల కోసం రూపొందించిన పోష్ చట్టాన్ని అందరూ తెలుసుకోవాలని సూచించారు. మహిళల సంక్షమం కోసం ఈ చట్టం తీసుకువచ్చారన్నారు. జిల్లాలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మహిళలకు తాము పనిచేసే ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని తెలిపారు. 70 శాతం మంది జిల్లాలో మహిళా ఉద్యోగులు ఉన్నారని, ఈ చట్టం మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహణతో పాటు మహిళా ఉద్యోగుల భద్రత కూడా ముఖ్య మని తెలిపారు. క్షత్రస్థాయిలో ఈ చట్టం మీద అవగాహన కల్పించాలని, ఇంటర్నల్ కమిటీ లు అన్ని గ్రామ, మండల స్థాయిలో పూర్తి స్థాయిలో అన్ని చోట్ల ఏర్పాటు కావాలన్నారు. చట్టంలో ఉన్న ప్రతి అంశం మీద ఎంసిహెచ్ఆర్డి నుండి వచ్చిన రీసోర్స్ పర్సన్ మాధురి మహిళా ఉద్యోగులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా విద్య, వైద్య, డిఆర్డిఓ ,డిడబ్ల్యూఓ, పోలీస్ తదితర శాఖల అధికారుల సమన్వయముతో ఆడపిల్లలను కాపాడుకునేందుకు రూపొందించిన ఉజ్వల కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కలెక్టర్ ,డీసీపీ, వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా సంబంధిత శాఖల పరిధిలో ఆడపిల్లల సంరక్షణతో పాటు వారి ఉజ్వల భవిష్యత్ కు తోడ్పాటు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, ఇంచార్జ్ డి.డబ్ల్యూ.ఓ కోదండరాములు, డిఆర్డిఓ, వివిధ శాఖలకి చెందిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వాటర్ ఫ్రిడ్జ్ ప్రారంభించిన

## మాజీ మంత్రి ఎర్రబెల్లి

**వర్ధన్నపేట, జనవరి 9, ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద దాతల సహకారంతో ప్రజలకోసం ఏర్పాటు చేసిన నూతన వాటర్ ఫ్రిడ్జని ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గ్రామ అభివృద్ధి కోసం దాతల నుంచి సహకారం తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య,ఉపసర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి,వర్ధన్నపేట ఇంచార్జ్ చింతల యాదగిరి, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి,మాజీ ఎంపీపీ అప్పారావు,కార్యదర్శి రామారావు, గ్రామ మాజీ సర్పంచ్ తుల్లా కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,వార్డు సభ్యులు బీమారాజు, అందే వసంత కృష్ణమూర్తి,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అటవీశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్




**వాజేడు, జనవరి 09, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆదేశాల మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను శుక్రవారం నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో 8 జట్టులు పాల్గొనగా అందులో రాంపురం జట్టు మొదటి స్థానం పొందగా చెరుకూరు జట్టు రన్నర్ గా నిలిచి రెండో స్థానం సాధించారు. గెలుపొందిన జట్టు సభ్యులకు అటవీ శాఖ చెరుకూరు సెక్షన్ ఆఫీసర్ ఎల్.నారాయణ, చెరుకూరు సర్పంచ్ వాసం రాజబాబు ల చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేశారు. అలాగే అడవిలో సంభవించు అగ్నిప్రమాదల నివారణ గురించి, వన్యప్రాణుల సంరక్షణ గురించి అటవీశాఖ చెరుకూరు సెక్షన్ అధికారి నారాయణ క్రీడాకారులకు, ప్రేక్షకులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసం రాజబాబు మాట్లాడుతూ గ్రామ యువత క్రీడలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని, అటవీ సంరక్షణలో గ్రామ ప్రజలు అటవీశాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ లు ఎమ్.పద్మ, కె.మనీషా, బేస్ క్యాంప్ సిబ్బంది జనార్దన్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# రవి నగర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 09**
గణపురం మండలంలోని పరుశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధి రవి నగర్ లో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం తో పాటు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్పూర్ వైద్యురాలు కృష్ణవేణి గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సాంబయ్య యాదవ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి,



టీచర్ నవ్య, దేవేందర్ రావు, భారత, పద్మ ఏఎన్ఎంలు ఆశలు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

**గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**గణపురంలో ఇందిరమ్మ చీరల పంపిణీ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 09**
మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ కృషి చేస్తుందని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరలను సర్పంచ్ కటుకూరి రాధికా శ్రీనివాస్ పంపిణీ చేశారు.డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.మహిళల అభ్యున్నతి కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు సామాజికంగా రాజకీయంగా ఎదగాలని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు.మహిళల అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు సర్పంచ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గణపురం ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ పాఠశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 09**
శ్రీ నారాయణ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ముగ్గులు (రంగోలి) పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయాలు సాంస్కృతిక విలువలను పరిరక్షించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు తల్లిదండ్రులు,విద్యార్థుల మధ్య అనుబంధాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. ముగ్గుల పోటీ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గణపురం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ గణపురం ఉప సర్పంచ్ కృష్ణ గౌడ్ కరెస్పాండెంట్ పోతుగంటి శశిధర చారి ప్రిన్సిపల్ స్వప్న చారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా క్రీడా పోటీలకు ఎంపిక



**వరంగల్ సిటీ, జనవరి 09(ప్రజాజ్యోతి):**
ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్ విభాగానికి గురుకుల డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకురాలు ఎంపిక అయింది. ఈనెల 12వ తేదీ నుండి 16 వరకు చండీఘడ్ లో జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్ విభాగంలో నగరంలోని రంగశాయిపేట లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల(వరంగల్ తూర్పు) ఫిజికల్ డైరెక్టర్ డా. ఎన్ పద్మ ఎంపిక అయింది. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాధిక, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మరియు అధ్యాపక బృందం పద్మ ను అభినందించడం జరిగింది. పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు.

## లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**వరంగల్ సిటీ, జనవరి 09(ప్రజాజ్యోతి):**



నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, సామాజికవేత్త, న్యాయవాది లయన్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పండుగలపై అవగాహన ఏర్పరచినట్లయితే భవిష్యత్తులో మంచి మార్గంలో వెళ్తారని తెలిపారు. అదేవిధంగా మన సంస్కృతి సాంప్రదాయాలు మన పండగల్లోనే ఉంటాయని తెలియజేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి ఎం మణిచందన, సుస్వర 10 వ తరగతి, ద్వితీయ బహుమతి సి హెచ్ రాహుల్ తేజ్, ఎం శివ సాయి 9 వ తరగతి, తృతీయ బహుమతి ఎస్ శ్రీనిధి హనిత్విక 6వ తరగతి, కన్సోలేషన్ బహుమతి ఎం సాన్వి, కే మాధురి 7వ తరగతి విద్యార్థులు గెలుపొందారు. కైట్స్ ఫెస్టివల్ లో పోటీ పడి పతంగులు ఎగురవేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు సాలెహా, పూర్ణిమ, తులసి, నుస్రత్, సాయి కృష్ణ, ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 09**



గణపురం మండలం లో రేపు రెండవ శనివారం 33/11కేవీ గణపురం,చెల్పూర్ కొండాపూర్,సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు జరుగుతున్నాయి కావున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ కోరారు

## ది గ్లోబల్ మైండ్స్ హైస్కూల్ లో ముందస్తుగా వైభవంగా సంక్రాంతి సంబరాలు



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జనవరి 9**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన తరుణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్లు మార్ట్స్ పరిధిలోని ది గ్లోబల్ మైండ్స్ హైస్కూల్ యందు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం రంగవల్లి, పతంగి పోటీలు నిర్వహించారు మరియు విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, మా విద్యాసంస్థకు విద్యార్థుల తల్లిదండ్రులు పోషక మహాశయులు కావున వారి ఆనందోత్సవాల కోసం రంగవల్లులు,పతంగి పోటీల వంటి వినూత్న కార్యక్రమం చేపట్టి తదనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టి .రాజేందర్ రెడ్డి తోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ పోటీలలో బాగంగా టార్చ్ ర్యాలీ




**పలిమెల జనవరి 09 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రంలో నాయకులు, అధికారులు మరియు విద్యార్థులు కలిసి చీఫ్ మినిస్టర్ కప్ పోటీలలో బాగంగా టార్చ్ ర్యాలీ శుక్రవారం రోజున నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలో భాగంగా టార్చ్ ర్యాలీ ని మండల కేంద్ర చౌరస్తా నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో భాగంగా గ్రామస్థాయి క్లస్టర్ లెవెల్ పోటీలను ఉద్దేశించి సమావేశం నిర్వహించి సర్పంచ్ జవ్వాజి పుష్పలత మాట్లాడుతూ విద్యార్థుల మరియు యువత లోని క్రీడా స్ఫూర్తిని వెలికితీసి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా కారులను వెలికి తీసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా రూపొందించిన కార్యక్రమం అని యువత క్రీడలో ఆసక్తి చూపించాలని ముందంజలో ఉండాలని అన్నారు. సుమారు నలబై నాలుగు క్రీడా అంశాల మీద క్రీడా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్, మండల విద్యాధికారి తిరుపతి, మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు మరియు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీకి ఆకుల సుభాష్ రాజీనామా



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 09**

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. శు క్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తన రాజీనామా నిర్ణయాన్ని ముందుగానే స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు ఫోన్ ద్వారా సమాచారం అందించానని, ఆ తర్వాతే బహిరంగంగా ప్రకటిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో నేరుగా చర్చించి తాను పార్టీలో చేరానని, ఇప్పుడు అదే విధంగా వారికి సమాచారం అందించి పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు సుభాష్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి ఒత్తిడి లేదని, తన ఇష్టపూర్వకంగానే రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఎవరి మధ్యవర్తిత్వం లేకుండానే పార్టీలో చేరానని, ఇప్పుడు కూడా అదే పంథలో బయటకు వస్తున్నానని వివరించారు. ఆవేశంతోనో, తొందరపాటుతోనో తీసుకున్న నిర్ణయం కాదని.. ఆలోచించే ఈ అడుగు వేశానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతానికి రాజకీయాలకు కొద్దిరోజుల పాటు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తు కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని ఆకుల సుభాష్ తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో విద్యార్థుల మానవహారం




**పాలకుర్తి జనవరి 09/ జనవరి**

మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవలో భాగంగా విద్యార్థులతో మానవహారం శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జనగామ ఆర్టిఏ జివిఎస్ గౌడ్ పాల్గొని ప్రారం భించిన అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు వారికి అవగాహన కలిగించడం జరిగింది. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన కలిగే సమస్యలను విద్యార్థులంద రూ పాఠశాలకు వస్తున్న ప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని 18 సంవత్స రాలు నిండని వారు ద్విచక్ర వాహనాలు నడపరాదని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రు లకు వాహన, రోడ్డు భద్రతల గురించి తెలుపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ దూలం పవన్ కుమార్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వేముల నాగరాజు, పాలకుర్తి సర్పంచ్ విజయ నాగన్న గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు, ప్రగతి విద్యా నిలయం,సిద్ధార్థ విద్యాలయం, సుధా టెక్నో స్కూల్, కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ పాఠశాలల కరస్పాండెం ట్లు,విద్యార్థిని విద్యార్థులు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు,గ్రామ పౌరులు, వివిధ సేవా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ స్కూల్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**



**వెంకటాపురం,జనవరి 9 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విజన్ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. పోటీల అనంతరం మొదటి బహుమతి,రెండవ బహుమతి,మూడవ బహుమతిలతో పాటు పోటీలో పాల్గొన్న విద్యార్థుల నుండి 10 ఉత్తమ చిత్రాలను ప్రత్యేకంగా ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి పాఠశాల యాజమాన్యం సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఉపాధ్యాయులు మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి,పోటీల నిర్వహణకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు,అలాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తమ పూర్తి సహకారం అందించిన పాఠశాల సిబ్బందికి పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజే శారు. పాఠశాలల్లో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సంస్కృతి,సాంప్రదాయాల పట్ల మరింత గౌరవం పెరుగుతుందని పాఠశాల యాజమాని బాహుబలేంద్రుని వెంకట రామారావు తెలిపారు.



# వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

**ప్రపంచ చరిత్రలో ప్రత్యేక మైలు రాయిగా మేడారం ఆలయం నిలుస్తుంది**

**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ**

**ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారు**

**మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





**ఏటూర్ నాగారం జనవరి 09 ప్రజాజ్యోతి**

వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని,గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని, ప్రపంచానికి ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారని, మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

మేడారం జాతర లో శాశ్వత ప్రతిపాదికన జరుగుతున్నా అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలావేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాల తో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యం తో పులకరిస్తారని పేర్కొన్నారు. ఈ మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. గద్దెల పునరుద్ధరన ముఖ్యమంత్రి చేతుల మీదుగా 19వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ,18వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధన ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ పునరుద్ధన విషయం లో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని , అందరి సమ్మతి, సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. జాతర లో మహిళా సంఘాల సభ్యులకు ప్రాధాన్యత ఇస్తూ వారికి బొంగు చికెన్, ఇప్ప పువ్వు లడ్డు ప్రత్యేక దుకాణాలు పెట్టించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జాతర లో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని , జాతర సమయం లో 30వేల మంది సిబ్బంది,జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు. తదనంతరం జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ మేడారం జాతర సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తాడ్వాయి - మేడారం ,పసర - మేడారం రహదారుల వెంట ప్రతి 2 కిలోమీటర్లకు ఒక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర నిర్వహణ కోసం సుమారు 20 మంది ఐపీఎస్ అధికారుల సేవలను వినియోగించుకుంటామని, భక్తులకు సేవలు అందించడానికి స్థానిక యువత సిద్ధంగా ఉన్నారని, వాహనాల పార్కింగ్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. జాతర పరిసరాలను 450 సీసీ టీవీ, 20 ప్రత్యేక డ్రోన్స్ నిఘా తో పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్ ద్వారా గద్దెల ప్రాంగణం లో భక్తుల రద్దీని పర్యవేక్షంచడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం 20కి పైగా డ్రోన్‌లను ఉపయోగిస్తూ, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హీట్ మ్యాప్ టెక్నాలజీ ద్వారా అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో జన సమూహ నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, వరంగల్ ములుగు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## షైన్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జనవరి 9**




భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ గాంధీనగర్ లో గల షైన్ హై స్కూల్ నందు ,సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగు సాంప్రదాయం ప్రకారం పాఠశాలకు చెందిన బాలికలు ముగ్గుల పోటీలలో, బాలురు పతంగులు ఎగురవేసే పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ ,సంక్రాంతి పండుగ అనేది సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజున ధన ధాన్య రాశులు ఇంటికి వచ్చిన సంతోషంలో ప్రజలు అందరూ జరుపుకునే పండుగ సంక్రాంతి అని తెలిపారు. అదేవిధంగా సంక్రాంతి వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల నృత్యాలు, నాటకాలు, పాటలతో అలరించి పాఠశాల అంతా పండుగ వాతావరణం నెలకొల్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, అకడమిక్ ఇంచార్జ్ ఎం. రాజేష్ కుమార్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాంటిసోరి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**నెక్కొండ, జనవరి 9 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని మాంటిసోరి హైస్కూల్‌లో సంక్రాంతి వేడుకలు శుక్రవారం అంబరాన్నంటాయి. హెడ్‌మాస్టర్ కొత్త మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి, రంగురంగుల ముగ్గులు దిద్ది పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. విద్యార్థులు వేసిన హరిదాసు వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ మాట్లాడుతు విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ ఆనంద రావు, తాటిపర్తి అంజన్ రెడ్డి, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షమ శాఖ బాలబాలిక క్రీడాలు

**ఏటూర్ నాగారం జనవరి 09 ప్రజాజ్యోతి**



ఏటూర్ నాగారం మండల కేంద్రంలోనీ కొమరం భీం క్రీడా మైదానంలో నిర్వహించిన. రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షమ శాఖ బాలబాలిక క్రీడాలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. గిరిజన సంక్షమ శాఖ ఐ టీ డి ఏ ఏటూరునాగారం వారు ఈనెల 7నుండి 9వరకు అంగరంగ వైభవం గా సంస్కృతి సాంప్రదాయ నృత్యాలతో ఆట పాటలతో క్రీడా నైపుణ్యలతో అట్టహాసంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి . చిత్ర మిశ్ర ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ . దబ్బగట్ల జనార్ధన్. ఐటీడీఏ ఐటిడిఓ దేశిరాం లు, ఏ సి ఎం ఓ లు, వివిధ పాఠశాలల పీజీ హెడ్మాస్టర్ లు స్పోర్ట్స్ అధికారులు, స్పోర్ట్స్ కన్వీనర్ లు, వివిధ పాఠశాల ల పిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు రాత్రి పగలు కష్టపడి ఘనంగా నిర్వహించారు ఈ క్రీడలలో 6 జోనుల నుండి 1800 క్రీడా కారులు పాల్గొన్నారు 200మంది పి.ఈ టీ, పీ.డీలు కన్వీనర్ లు, స్పోర్ట్స్ అధికారులు నిర్వహించారు ఈ క్రీడాలలో 14 సం. బాల బాలికల కబడ్డీ పోటీలో ప్లేన్ ఏరియా మొదటి బహుమతి, రెండవ బహుమతి ఉట్నూర్, మూడవ బహుమతి ఏటూరునాగారం గెలువగాబాలికల లో భద్రాచలం 1,ఏటూరునాగారం 2,ఉట్నూర్ 3 గెలిచాయి, వాలీబాల్ 14బాలబాలికలలో ఉట్నూర్ 1,భద్రాచలం 2,ఏటూరునాగారం 3 గెలవగా బాలికలలో భద్రాచలం 1,ఏటూరునాగారం 2,ఉట్నూర్ 3గెలిచాయి 17సం. విభాగం వాలిబాల్ పోటీలో బాయ్స్ భద్రాచలం 1,ఏటూరునాగారం 2,ప్లేనేరియా 3 గెలిచి సత్తా చాటాయి బాలికలలో ఉట్నూర్ మెదటి బహుమతి భద్రాచలం రెండు ఏటూరునాగారం మూడవ బహుమతి గెలుచుకున్నాయి ఆలాగే అథ్లెటిక్స్ ఆర్చరి, ఖో ఖో లలో వివిధ జోన్లు గెలుచుకున్నాయి గెలుపొందిన క్రీడాకారులకు డిప్యూటీ డైరెక్టర్ లు, ఏ టి డి ఓ లు, ఏసీఎంవో. ఆలాగే ఏటూరునాగారం సర్పంచ్ ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిధులు బహుమతులు అందించారు చదువుతో పాటు క్రీడాల్లో రాణించి ఆరోగ్య కరమైన జీవితానికి బాటలు వేసుకోవాలని విద్యార్ధి దశనుండే నాయకత్వలక్షణాలు అలవడేందుకు క్రీడలు దోహద పడుతాయని యువత చెడుదారిన పడకుండ క్రమశిక్షణ అలవడుతుందని అతిధులు విద్యార్థులకు సూచనలు చేసి అందరు సూదుర ప్రాంతాలనుండి వచ్చారు అందరు క్షమంగా సమ్మక్క ఆశిష్యులతో గమ్యం చేరుకోవాలని సూచించారు.

# కొత్తూరు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోముందస్తు సంక్రాంతి సంబరాలు



**రాయపర్తి ,జనవరి 9 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం. కొత్తూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లలో శుక్రవారం విద్యార్థినిలు సంక్రాంతి పండుగ సందర్భంగా రంగవల్లి పోటీలలో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బాబురావు, రమాదేవి, అనురాధ, కందగట్ల రమేష్, పూర్ణచందర్, అరవింద్, రమేష్, రజిత, శ్రీనాథ్ మొదలగు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గన్నారం లో పశువుల ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం

**రైతులు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**పశు వైద్యాధికారి శృతి**



**రాయపర్తి జనవరి 9 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని గన్నారాం గ్రామంలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా మండల పశువైద్యాధికారిని శృతి వి ఏ ఎస్ రాయపర్తి సర్పంచ్ గడ్డం. విజయ సమ్మయ్య ఉపసర్పంచ్ బోంద్యాలు పాల్గొని వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కవ్వమాడిన ఇంట్లో కరువుండదని ప్రతీక ఇంట్లో పాడి పశువులు ఉండాలని ప్రతి ఒక్కరూ రోజు ఒక్క గ్లాస్ పాలు తాగడం వల్ల మనకు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు , కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా సెమెన్ అందుబాటులో ఉంది. రైతులు సద్వినియోగించుకోగలరని దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారూ. ఈ శిబిరంనకు ఎల్ ఎస్ ఏ వెంకటయ్య, వి ఏ గణేష్. గోపాలమిత్రులు. బానోత్ . రమేష్ ,. రమెష్ గ్రామ పాడి రైత రైతులు ఈ శిబిరంలోపాల్గొన్న పశువులకు చికిత్స అందించి వాటికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. 61 పశువులు రాగా 28ఎదకు రాని 25దూడలకు నట్టల నివారణ మందులు 13 గర్భకోశ వ్యాధులు మరియు 13 పశువులకు సాధారణ చికిత్స అందించడం జరిగింది.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్పీ సంకీర్త్




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను శుక్రవారం రోజున ఎస్పీ సంకీర్త్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజజ్యోతి ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వానికి ప్రజలకు వారదలుగా నిలుస్తూ ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ ముందు నడవాలని ఆకాంక్షంచారు. ఇదే తరుణంలో నూతన సంవత్సరములో యువత మాదకద్రవ్యాలపై యుద్ధాన్ని ప్రకటించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రజా జ్యోతి ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాపర్ వీరగంటి రాజమౌళి,వేముల రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగుపల్లి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**మహాముత్తారం,జనవరి 9. ప్రజాజ్యోతి**
మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండగ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు టీచర్స్ పతంగులు పట్టుకొని ఆకాశంలో పతంగులు ఎగరవేసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం బాలికలు సోషల్ టీచర్ చంద్రకళ సహకారంతో అందమైన రంగవల్లులు వేసి సంక్రాంతి పండగ ప్రాధాన్యతను ముగ్గుల రూపంలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంబశివరావు మాట్లాడుతూ సంక్రాంతి అనేది సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశికి ప్రయాణం చేస్తుందని పేర్కొన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని ఇంటిలో నిలువ చేస్తూ సంతోషంగా జరుపుకునేదని భోగిమంటలు వేసి దానధర్మాలు చేస్తూ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే పండుగ ఇదని తెల్లవారుజామున భోగి మంటలు వేస్తారన్నారు. పండుగలు అనేవి మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడతాయని తెలిపారు. విద్యార్థులందరూ ఆనందంగా పండుగ జరుపుకొని కుటుంబ సభ్యులతో గడపాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్ సకరామ్ నాయక్ కామిడీ సతీష్ రెడ్డి సుంకు చంద్రకళ పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి పిఈటి పి వెంకటేష్ ఆర్టు టీచర్ బి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుదగాని కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**ఈదులకంటి రవీందర్ రెడ్డి**



**రాయపర్తి, జనవరి 9 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుదగాని కుమారస్వామి ఆనారోగ్యంతో శుక్రవారం మరణించగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టి పిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కుమార స్వామి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతినీ తెలియజేసిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈఈకార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షుడు కొనుకటి రవీందర్ రెడ్డి,సర్పంచ్ సంకినేని. సారయ్య,ఉప సర్పంచ్ మంద.రాజు వార్డు మెంబర్ సుదగాని నారాయణ,మాజీ ఎంపీటీసీ గోవింద్,ఏసిరెడ్డి మోహన్ రెడ్డి ,నకిరెడ్డి రాజు,మంద. యాకుబ్ రెడ్డి ,అవునూరి శ్రీను,కొనుకటి సోమయ్య, కొనుకటి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.